
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 189 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.03.02.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# మేం తెలంగాణ ప్రజలకు గులాం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తాము తెలంగాణ ప్రజలకు గులాం, ఢిల్లీకి గులాం కాదనీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) అన్నారు. తెలంగాణ ప్రజలకు బానిసలుగా ఉంటామని చెప్పారు. సోమవారం హైదరాబాద్ నందినగర్‌లోని తన నివాసంలో మీడియాతో కేటీఆర్ చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లాక్‌మెయిల్‌కు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. ఆర్టీఐ ద్వారా బ్లాక్‌మెయిల్ చేయడం ఆయన వృత్తి అని అన్నారు. ముఖ్యమంత్రి పదవిని కూడా బ్లాక్‌మెయిల్ చేసి తెచ్చుకున్నాడేమోనని ఎద్దేవా చేశారు.

కేసీఆర్‌ను సిట్ విచారణ చేసిన నేపథ్యంలో ఆదివారం దాదాపు ఏడు వేలకుపైగా గ్రామాలు, పట్టణాల్లో నిరసనలు, సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమాలు, బైక్ ర్యాలీలు జరిగాయని అన్నారు. తెలంగాణ ఉద్యమం రోజులు, ఉద్యమ స్ఫూర్తి గుర్తుకొచ్చాయని చెప్పారు. తమలో స్ఫూర్తిని నింపిన బీఆర్ఎస్ కార్యకర్తలకు, వారిని తట్టిలేపిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు ప్రకటించారు. కేసీఆర్ సిట్ విచారణకు రావాల్సిన అవసరం లేదన్నారు. కోర్టుకు వెళ్లే అవకాశముందని అన్నారు. అధికారికంగా 900 మంది పోలీసులు, అనధికారికంగా రెట్టింపు మంది ఉన్నారని వివరించారు.

పాలనా వైఫల్యంతో ఇబ్బంది

పరిపాలనా వైఫల్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ఇబ్బంది పడుతున్నారని కేటీఆర్ అన్నారు. మేడారం జాతర తెలంగాణ కుంభమేళా అని చెప్పారు. అధికారంలో ఎవరున్నా ఏర్పాట్లు ఘనంగా ఉంటాయని వివరించారు. నామమాత్రంగా మంత్రివర్గ సమావేశాన్ని ములుగులో నిర్వహించారని అన్నారు. ఏర్పాట్లు సరిగ్గా చేయనందుకు జాతర సందర్భంగా మంత్రి కారు అద్దాలను పగలగొట్టారని చెప్పారు. సుల్తాన్‌బజార్‌లో పట్టపగలు ఉదయమే ఏటీఎం వద్ద కాల్పులు జరిపి రూ.లక్ష ఎత్తుకెళ్లారని అన్నారు. శాంతిభద్రతల నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యం ఉందన్నారు. సహజ వనరులను, జల వనరుల దోపిడీని ప్రభుత్వం కాపాడ్డం లేదని చెప్పారు.

పాత బాసు చంద్రబాబు, కేసుల కోసం కేంద్రాన్ని ఏమీ అనడం లేదన్నారు. సింగరేణిలో సీఎం రేవంత్‌రెడ్డి బామ్మర్ది సృజన్‌రెడ్డి దోపిడీపై బయటపెట్టినా భట్టి, కిషన్‌రెడ్డి సరైన సమాధానం చెప్పకుండా బుకాయిస్తున్నారని విమర్శించారు. సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించడానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. సింగరేణిలో ఎంత మంది సైట్ విజిట్‌కు వచ్చారో శ్వేతపత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. దానికోసం సృజన్‌రెడ్డి ఫోన్ చేసిన కాల్ డేటాను చూస్తే అన్ని విషయాలు బయటకొస్తాయని అన్నారు. పాలనా వైఫల్యం, భూదోపిడీ, జలదోపిడీ, బొగ్గు దోపిడీ, శాంతి భద్రతల వైఫల్యం కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల దృష్టిని మరల్చడం కోసమే కేసీఆర్‌కు సిట్ నోటీసుల పేరుతో డ్రామా నడిపించారని విమర్శించారు.

సజ్జనార్ అత్యుత్సాహం మంచిది కాదు

సిట్ చీఫ్ సజ్జనార్ జడ్జి కాదని కేటీఆర్ అన్నారు. ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధించి ఆయన వద్ద ఏమైనా సమాచారం ఉంటే కోర్టుకు ఇవ్వాలని సూచించారు. చట్టబద్ధమా? చట్టవిరుద్ధమా? అనేది కోర్టు నిర్ణయిస్తుందన్నారు. సజ్జనార్‌కు అత్యుత్సాహం మంచిది కాదని చెప్పారు. తమ పార్టీ నాయకుడు కేసీఆర్‌ను అక్రమ కేసులతో వేధిస్తే ఊరుకుంటామా?, తప్పకుండా స్పందిస్తామని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మూడుసార్లు



దావోస్ పర్యటనకు వెళ్లారని చెప్పారు. ఆ పెట్టుబడులపై శ్వేతపత్రం ప్రకటించాలనీ, ఎన్ని పరిశ్రమలు నెలకొల్పారో చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్, మేఘా కృష్ణారెడ్డి జూబ్లీహిల్స్‌లోనే ఉన్నా దావోస్‌కు వెళ్లి ఒప్పందం చేసుకున్నారని ఎద్దేవా చేశారు.

మున్సిపల్ ఎన్నికల్లో సత్తాచాటుతాం

మున్సిపల్ ఎన్నికల్లో సత్తాచాటుతామని కేటీఆర్ అన్నారు. ఎక్కడికక్కడ స్థానికంగా ప్రచారం చేస్తున్నామని చెప్పారు. రోడ్‌షోలు, అట్టహాసం చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో 143 మున్సిపాల్టీల్లో 135 వరకు గెలిచామని అన్నారు. ఇప్పుడు 116 మున్సిపాల్టీలు, ఏడు కార్పొరేషన్లలో మెజార్టీ స్థానాలను గెలుస్తామని చెప్పారు. సిర్పూర్, షాద్‌నగర్ మున్సిపాల్టీలను తప్పకుండా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థులకు మంగళవారం బీంఫామ్‌లను అందజేస్తామన్నారు. రాష్ట్రంలో కేసీఆర్‌కు సరితూగే నాయకుడు లేరని అన్నారు. కవిత వ్యాఖ్యలపై ఎందుకు స్పందించడం లేదని విలేకర్ల ప్రశ్నకు కేటీఆర్ స్పందిస్తూ పార్టీ ఒక నిర్ణయం తీసుకుందనీ, ఇక పదేపదే స్పందించాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి రావుల చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోడీ హయాంలో రూ.153 లక్షల కోట్ల అప్పు

2014 వరకు రూ.55 లక్షల కోట్ల అప్పు ఉండేదని కేటీఆర్ చెప్పారు. మోడీ ప్రభుత్వం రూ.153 లక్షల కోట్లు అప్పు చేసిందన్నారు. దీంతో భారత్ మొత్తం అప్పు రూ.208 లక్షల కోట్లకు చేరిందని వివరించారు. ఒక్కొక్కరిపై లక్ష అప్పు ఉందని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని కుదించిందని చెప్పారు. ఎరువుల సబ్సిడీకి కోతలు విధించిందనీ, ఆహార సబ్సిడీకి కేటాయింపులు తగ్గించిందని వివరించారు. స్వచ్ఛ భారత్ మిషన్‌కు నిధులు తగ్గాయని అన్నారు. బయో ఫార్మాకు రూ.పది వేల కోట్లు కేటాయించినా తెలంగాణకు రూ.పది కూడా ఇవ్వలేదన్నారు.

బయో ఫార్మా కాపిటల్ హైదరాబాద్ అని చెప్పారు. 60 సార్లు సీఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లినా ఏం సాధించారని ప్రశ్నించారు. భౌగోళికంగా హైదరాబాద్ వివిధ నగరాలకు మధ్యలో ఉండడం వల్లే హైస్పీడ్ రైళ్లను కేంద్రం ప్రకటించిందని అన్నారు. సిట్ విచారణ నేపథ్యంలో బెదిరించినట్టు ఏ వ్యాపారవేత్త ఫిర్యాదు చేయలేదన్నారు. సీఎం రేవంత్‌కు ఎలా సమాచారం వస్తుందో గతంలో కేసీఆర్‌కు అలాగే వచ్చిందని గుర్తు చేశారు. చట్టవిరుద్ధంగా ఏమీ జరగలేదనీ, ఈ ఘట్టాన్ని ముగించాలని కోరారు. దుష్ప్రచారం, లీకులు, అబద్ధాలను మీడియా ప్రచురించొద్దని సూచించారు.

# మున్సిపోల్స్ గైడ్‌లైన్స్ విడుదల

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మున్సిపల్ పరోక్ష ఎన్నికలకు సంబంధించి సోమవారం తెలంగాణ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు విడుదల చేసింది. తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారం మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మన్, వైస్ చైర్మన్లను నేరుగా ఎన్నికైన సభ్యులతో పాటు ఎక్స్ అఫిషియో మెంబర్లైన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎన్నుకుంటారు. ఎక్స్ అఫిషియో సభ్యులు తాము ఓటు వేయాలనుకున్న కార్పొరేషన్, మున్సిపాల్టీలో తమ ఓటు హక్కును ఫిబ్రవరి 11 నుంచి14 వరకు సంబంధిత కలెక్టర్ నియమించిన అధికారి ప్రత్యేక సమావేశం కోసం నోటిఫికేషన్ విడుదల చేసే వరకు నమోదు చేసుకోవచ్చు.

ఫిబ్రవరి 16న ఎన్నికైన సభ్యులతో సంబంధిత ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అదే రోజు చేతులెత్తే పద్ధతిలో కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్నుకుంటారు ఎన్నికైన సభ్యుల్లో 50 శాతాన్ని కోరంగా పరిగణిస్తారు. అంతకన్నా తక్కువ మంది హాజరైనా, మరే ఇతర కారణాల చేత సమావేశం వాయిదా పడినా..ఆ ఎన్నికను తదుపరి రోజు నిర్వహిస్తారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నుంచి ఎన్నికైన అభ్యర్థులు విప్ ఆదేశాలను పాటించకుంటే ఆయా పార్టీలు తీసుకునే చర్యలకు బాధ్యులవుతారు.

ఎక్స్ అఫిషియో సభ్యుల ఓటు నమోదు చేయండి

జిల్లా కలెక్టర్లకు ఎన్నికల సంఘం ఆదేశం

మున్సిపల్ పరోక్ష ఎన్నికల్లో పాల్గొనే ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నుంచి ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఓటు హక్కు నమోదు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ మేరకు ఆమె సోమవారం హైదరాబాద్ నుంచి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ పరోక్ష ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో 11 నుంచి 14 వరకు అవకాశం కల్పించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ ఎన్నికల సంఘం కార్యదర్శి లింగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్వీయప్రకటిత జాతిపితలకు సిగ్గుండాలే!

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: 'జాతిపిత'లు అంటూ స్వయంగా ప్రకటించుకొని, అవినీతి, అక్రమాలు, అరాచకాలకు పాల్పడి, మమ్మల్ని ఎవరూ ప్రశ్నించొద్దు అనడం విచిత్రంగా ఉన్నదని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మధ్య తెలంగాణ జాతిపిత అని కొందరు వాళ్లకు వాళ్లే రాసుకుంటున్నారనీ, ఉద్యమకారులం అని వాళ్లే చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని రావి నారాయణ రెడ్డి ఆడిటోరియంలో 'రావి నారాయణరెడ్డి జాతీయ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం' జరిగింది. జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డికి ఈ పురస్కారాన్ని అందచేశారు. ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీపీఐ నాయకులు కే నారాయణ, చాడ వెంకట్‌రెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పోలీసులు చిన్న నోటీసులు ఇస్తే 'జాతిపిత'కు నోటీసులు ఇస్తారా అని ప్రశ్నిస్తున్నారనీ, అధికారంలో ఉన్నన్నాళ్లు దోచుకొని, దాచుకుంటే విచారణలు చేయకుండా ఎలా ఉంటారని ప్రశ్నించారు. ఆనాడు జాతిపిత మహాత్మా గాంధీ పదవులను త్యాగం చేసి, దుర్మార్గుల తూటాలకు ప్రాణాలు వదిలారనీ, ఇప్పుడు జాతిపిత అని చెప్పుకుంటున్న వాళ్లు అసలు ఏం చేశారని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులను ఏకం చేసి ఉద్యమాన్ని నడిపించిన ప్రొఫెసర్ కోదండరాం ఉద్యమకారుడు కాదా? ఆనాడు ఆయన ఇంటి తలుపులు బద్దలు కొట్టి అరెస్టు చేసింది మీ పాలనలో కాదా.. అప్పుడు ఉద్యమకారులు గుర్తుకురాలేదా? అని నిలదీశారు. "మిమ్మల్ని పోలీసులు అలా తలుపులు బద్దలు కొట్టి తీసుకురాలేదు కదా..నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచారు." అని చెప్పారు. రావి నారాయణరెడ్డి లాంటి వారు తెలంగాణ కోసం సర్వం కోల్పోయారు. పదవులు, వేలకోట్ల ఆస్తులు సంపాదించుకున్న మీరు ఉద్యమకారులు ఎలా అవుతారని ప్రశ్నించారు. "ప్రజలు మిమ్మల్ని తిరస్కరించినప్పుడన్నా అర్థం చేసుకోవాలి.

హుందాగా తప్పుకుంటే కొంతైనా మీ గౌరవం నిలబడేది. ప్రజలే తప్పు చేశారని చెప్పడం.. ఇదెక్కడి ప్రజాస్వామ్యం, ఇదెక్కడి ఉద్యమకారుడి లక్షణం, ఇదెక్కడి జాతిపిత లక్షణం" అని ఎద్దేవా చేశారు. అక్రమమార్గం ఎంచుకున్న వారు ప్రజాస్వామ్యంలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని అంబేద్కర్ చెప్పారనీ, శిబూసోరెన్ లాంటి వాళ్లు విచారణలు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ఎవరూ దైవాంశసంభూతులు కాదన్నారు. మధ్య యుగాల చక్రవర్తులు తమ బాధను రాజ్యం బాధగా ప్రచారం చేసేవారనీ, ఇప్పుడా చక్రవర్తులకు కాలం చెల్లిందని చెప్పారు. ప్రజాస్వామ్యంలో తప్పు చేసినవారు విచారణ ఎదుర్కోవాల్సిందేనని స్పష్టంచేశారు. కమ్యూనిస్టులు నినాదాలు ఇచ్చి, పోరాటాలు చేశారనీ, వాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చట్టబద్ధత కల్పించిందని గుర్తుచేశారు. దున్నే వాడికే భూమి అని పోరాడితే కాంగ్రెస్ పేదలకు భూములు పంచిందన్నారు. దేశంలో నాణేనికి ఒకవైపు కాంగ్రెస్, మరోవైపు కమ్యూనిస్టులు ఉండాలని చెప్పారు.



'సర్' ఓటుహక్కును కాలరాసేందుకే...

ప్రధాని మోడీ ఒకే దేశం, ఒకేపార్టీ అనేదాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. దానికోసమే రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును కాల రాసేందుకు 'సర్'ను తెచ్చారని చెప్పారు. ఓటు హక్కును కాలరాయాలన్న కుట్రపై కమ్యూనిస్టులు గ్రామాల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. రాజ్యాంగంపై దాడి జరుగుతున్నదనీ, దానిపై ప్రజల్లో చైతన్యం కలిగించాలని చెప్పారు.

ఆనాటి త్యాగాల్ని చరిత్ర విస్మరించదు

పాతతరం నాయకులు ప్రజల కోసంచేసిన త్యాగాలను చరిత్ర ఏనాటికీ విస్మరించదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రావి నారాయణరెడ్డి అరాచక శక్తులకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినా, పేద ప్రజల కోసం తన 500 ఎకరాల భూమిని దానం చేసిన గొప్ప వ్యక్తి అని కీర్తించారు. రాచరిక పాలన, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడారని తెలిపారు. బండి యాదగిరి లాంటి నిరక్షరాస్యులను ప్రభావితం చేశారనీ, దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కంటే ఎక్కువ మెజారిటీతో పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికయ్యారని చెప్పారు. ప్రజా తీర్పును ప్రతిబింబించేలా ఆనాడు మొట్టమొదటి పార్లమెంట్ భవనాన్ని రావి నారాయణరెడ్డితో నెహ్రూ ప్రారంభింపజేశారని గుర్తుచేశారు. 60 ఏండ్ల వయసులో ప్రజలకు స్ఫూర్తినిస్తూ పార్టీ, రాజకీయ పదవుల నుంచి తప్పుకున్న గొప్ప నేత అని శ్లాఘించారు.

ఈ కాలంలో ప్రజలు ఓడించినా కొందరు పదవులు వదులుకోవడానికి సిద్ధంగా లేరని చెప్పారు. తొలి తరంలో బూర్గుల రామకృష్ణారావు, రావి నారాయణరెడ్డి స్ఫూర్తినిస్తే, మలితరంలో ఎస్ జైపాల్‌రెడ్డి, జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి లాంటి వారు తెలంగాణ సమాజానికి ఒక స్ఫూర్తిని ఇస్తున్నారని అన్నారు. 2019లో ఎస్ జైపాల్‌రెడ్డిని పార్లమెంటుకు పోటీచేయాలని తానే స్వయంగా కోరాననీ, కానీ తరం మారింది.. ప్రత్యక్ష రాజకీయాలకు తాను దూరంగా ఉంటూ, మీలాంటి యువతరం రాజకీయాల్లో ఉండాలని ఆయన ప్రోత్సహించారని గుర్తుచేసుకున్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి నిబద్ధత ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షాను భయపెట్టిందన్నారు. ప్రజలకు ప్రజాస్వామ్య స్ఫూర్తిని అందించడం కోసం, ఒకే పార్టీ, ఒకే వ్యక్తి పాలనకు వ్యతిరేకంగా ఆనాడు సుదర్శన్‌రెడ్డి ఎన్నికల బరిలోకి దిగారని చెప్పారు. అలాంటి వ్యక్తికి రావి నారాయణరెడ్డి పురస్కారం అందించడం సముచితమని ప్రసంసించారు.

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీరని అన్యాయం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. ఆయిల్ సాగును ప్రోత్సహించేందుకుగానూ ఆయిల్‌ఫామ్ దిగుమతులపై సుంకాలు పెంచాలనే విజ్ఞప్తిని, కోట్లాది మంది రైతుల ఆశలను మోడీ సర్కారు పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు తీవ్ర నష్టం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించాల్సింది పోయి దిగుమతులకు అనుకూలంగా కేంద్రం వ్యవహరించడం దురదృష్టకరమని తెలిపారు. పసుపు బోర్డు ఏర్పాటుకు నిధుల కేటాయింపు లేకపోవడం, అలాగే పసుపును హై వ్యాల్యూ క్రాప్‌గా గుర్తించకపోవడం తెలంగాణ పసుపు రైతులకు తీవ్ర నిరాశను కలిగించిందని పేర్కొన్నారు.

# గోదావరి పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతున్న దృశ్యం


హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ రానున్న గోదావరి నది పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా మండలాల వారిగా పుష్కర ఘాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాసర పుష్కర ఘాట్ వద్దకు పుష్కరాల స్నానాలు ఆచరించే భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి పుష్కర ఘాటు వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ఆయా మండలాల వారీగా రెవెన్యూ, వివిధ విభాగాల ఇంజనీరింగ్, పోలీసు, విద్యుత్, శాఖల అధికారులు లు వెంటనే పుష్కర ఘాట్ల ప్రాంతాలను సందర్శించి, అక్కడ అవసరమైన ఏర్పాట్లను పరిశీలించాలని అన్నారు. అన్ని పుష్కర ఘాట్ ల వద్ద అవసరమైన పార్కింగ్ ప్రాంతాలను గుర్తించాలని తెలిపారు. భక్తుల కొరకు దుస్తులు మార్చుకునే గదులు, త్రాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి పుష్కర ఘాటు వద్ద ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడంతో పాటు, దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పుష్కర ఘాట్ల వరకు అవసరమైన రోడ్డు సదుపాయం కల్పించాలని చెప్పారు. ఎప్పటికప్పుడు మెరుగైన పారిశుధ్యం కొనసాగించాలని వివరించారు. పుష్కర ఘాట్ల పరిసర ప్రాంతాలలో వంగిన, పాడైన విద్యుత్ స్తంభాలను మార్చాలని పేర్కొన్నారు. మెరుగైన విద్యుత్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పార్కింగ్ ప్రాంతాలలో, పుష్కర ఘాట్ ల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు, పటిష్ట పోలీసు బందోబస్తు కల్పించాలని ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులను అంచనా వేస్తూ దానికి అనుగుణంగా సంబంధించిన మౌలిక సదుపాయాలను కల్పించాలని తెలిపారు.

ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, అదనపు ఎస్పీ ఉపేంద్రా రెడ్డి, వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, తహసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో దివ్యాంగులకు తీరని అన్యాయం....

### 300 పింఛన్ మోదీ ప్రభుత్వానికి సిగ్గుచేటు.....

### స్పందన దివ్యంగుల నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర నాయకులు సాక్ పెల్లి సురేందర్

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 2 అమృత్ తెలంగాణ నరేంద్ర మోదీ గారు, 300 రూపాయలతో ఒక పూట భోజనం కూడా రాని పరిస్థితి ఉంటే.. నెల మొత్తానికి దివ్యాంగుడికి ఇచ్చే పింఛన్ 300 ఏంటి ఇది దివ్యాంగులపై చూపిస్తున్న జాలియా లేక అవహేళన" అని స్పందన దివ్యంగుల నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర నాయకులు సాక్ పెల్లి సురేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పిబ్రవరి 01, 2026 రోజున ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ 2026–27పై ఆయన స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. 2012 నుంచి ఇప్పటివరకు అంటే దాదాపు 14 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 'ఇందిరా గాంధీ జాతీయ దివ్యాంగుల పింఛన్' కేవలం 300 వద్దే ఆగిపోయింది. నిత్యావసర ధరలు ఆకాశాన్ని తాకుతుంటే, కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్లు దోచిపెడుతున్న మోదీ ప్రభుత్వానికి, దేశంలోని కోట్లాది మంది దివ్యాంగులకు కనీసం 5,000 పింఛన్ ఇచ్చే మనసు లేదా బడ్జెట్‌లో దివ్యాంగుల సంక్షేమ శాఖకు కేటాయింపులు పెంచామని చెప్పుకోవడం పచ్చి అబద్ధం. కొత్తగా ప్రవేశపెట్టిన పథకాలు కేవలం పాత వాటికి పేర్లు మార్చినవే తప్ప, క్షేత్రస్థాయిలో దివ్యాంగుల బతుకులు మార్చేవి కావు. 'వికసిత్ భారత్' అని గొప్పలు చెప్పుకునే మీరు, దివ్యాంగులను 'అంధకార భారత్' లోకి నెట్టేస్తున్నారు. 2016 దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం మాకు అందాల్సిన విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం నిధుల కేటాయింపులో కేంద్రం కోత విధించడం దుర్మార్గం. జనాభాలో గణనీయంగా ఉన్న దివ్యాంగులకు బడ్జెట్‌లో 1% నిధులు కూడా కేటాయించకపోవడం మీ వివక్షకు పరాకాష్ట వెంటనే కేంద్రం తన వాటా పింఛన్‌ను 5,000లకు పెంచాలి. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఉన్న దివ్యాంగులందరినీ ఏకం చేసి ఢిల్లీ పీఠాన్ని కదిలించేలా పోరాటాన్ని ఉధృతం చేస్తాం. అని హెచ్చరించారు.

# మున్సిపల్ కౌంటింగ్.. ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

## నిర్మల్ పాలిటెక్నిక్ కళాశాలలో కేంద్రాల పరిశీలన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్


మున్సిపల్ ఎన్నికల నిర్వాణపై అధికారులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్


కౌంటింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 2 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లాలో జరిగే మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, పటిష్ట భద్రత మధ్య నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీలకు కేటాయించిన స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చేసిన కలెక్టర్, అక్కడ చేపట్టిన భద్రతా చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లెక్కింపునకు అవసరమైన సిబ్బందిని ముందుగానే కేటాయించాలని, గదుల్లో సరిపడా టేబుళ్ల ఏర్పాటు చేయాలని సూచించారు. అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక సీటింగ్ సదుపాయం కల్పించాలన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, భోజన వసతి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఎక్కడా ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో లెక్కింపు ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, తహసిల్దార్ రాజు తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం పరోక్ష విధానంలోపత్రిక ప్రకటన

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 02, 2026 ఆదిలాబాదు: మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం పరోక్ష విధానంలో నిర్వహించే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని సోమవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నిర్వహణపై అధికారులకు కీలక దిశానిర్దేశం చేశారు. ఎక్స్ అఫిషియో సభ్యుల మున్సిపాలిటీ ఎంపిక కోసం తక్షణమే నోటీసులు జారీ చేసి, వారి నుంచి ఆప్షన్లను స్వీకరించాలని ఆదేశించారు. పరోక్ష పద్ధతిలో జరిగే ఈ ఎన్నికల్లో పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు ఎక్స్ అఫిషియో హోదాలో ఏదో ఒక మున్సిపాలిటీని ఎంచుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మున్సిపల్ చట్టం సెక్షన్ 5, 20 ప్రకారం ప్రజాప్రతినిధులు ఎన్నికైన 30 రోజుల్లోపు తమ ఆప్షన్‌ను తెలియజేయాలని, ఒకవేళ ఇప్పటివరకు ఆ సమాచారం ఇవ్వని పక్షంలో మున్సిపల్ ఎన్నికలు ముగిసిన 30 రోజుల్లోపు సంబంధిత మున్సిపల్ కమిషనర్‌కు ఆప్షన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ప్రక్రియ కోసం ఫిబ్రవరి 11 నుండి 14వ తేదీల మధ్య ప్రజాప్రతినిధులకు నోటీసులు జారీ చేసి, వారి ప్రాతినిధ్యాన్ని ఖరారు చేయాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సాధారణ ఎన్నికల పరిశీలకులు డి.హనుమంత్ నాయక్, అదనపు కలెక్టర్లు శ్యామల దేవి, రాజేశ్వర్ ఆర్డీఒ స్రవంతి, ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్ కమిషనర్ రాజు, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

పరిశీలకులు డి.హనుమంత్ నాయక్, అదనపు కలెక్టర్లు శ్యామల దేవి, రాజేశ్వర్ ఆర్డీఒ స్రవంతి, ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్ కమిషనర్ రాజు, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు. నిర్వహించే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని సోమవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నిర్వహణపై అధికారులకు కీలక దిశానిర్దేశం చేశారు. ఎక్స్ అఫిషియో సభ్యుల మున్సిపాలిటీ ఎంపిక కోసం తక్షణమే నోటీసులు జారీ చేసి, వారి నుంచి ఆప్షన్లను స్వీకరించాలని ఆదేశించారు. పరోక్ష పద్ధతిలో జరిగే ఈ ఎన్నికల్లో పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు ఎక్స్ అఫిషియో హోదాలో ఏదో ఒక మున్సిపాలిటీని ఎంచుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. మున్సిపల్ చట్టం సెక్షన్ 5, 20 ప్రకారం ప్రజాప్రతినిధులు ఎన్నికైన 30 రోజుల్లోపు తమ ఆప్షన్‌ను తెలియజేయాలని, ఒకవేళ ఇప్పటివరకు ఆ సమాచారం ఇవ్వని పక్షంలో మున్సిపల్ ఎన్నికలు ముగిసిన 30 రోజుల్లోపు సంబంధిత మున్సిపల్ కమిషనర్‌కు ఆప్షన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ప్రక్రియ కోసం ఫిబ్రవరి 11 నుండి 14వ తేదీల మధ్య ప్రజాప్రతినిధులకు నోటీసులు జారీ చేసి, వారి ప్రాతినిధ్యాన్ని ఖరారు చేయాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ విసి హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సాధారణ ఎన్నికల పరిశీలకులు డి.హనుమంత్ నాయక్, అదనపు కలెక్టర్లు శ్యామల దేవి, రాజేశ్వర్ ఆర్డీఒ స్రవంతి, ఆర్డీఓ స్రవంతి, మున్సిపల్ కమిషనర్ రాజు, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, రాజర్షి షా అన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకులు హనుమంత్ నాయక్


హాజరైన జిల్లా అధికారులు



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం డిపిఆర్ఓ కార్యాలయంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు హనుమంతు నాయక్



ఏర్పాటుచేసిన మీడియా సెంటర్ ను పరిశీలించి పలు సూచనలు చేసిన పాల్గొన్న డిపిఆర్ఓ .విష్ణువర్ధన్, ఇ డి ఎం బండి రవి

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి : ఎన్నికల ప్రక్రియలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, రాజర్షి షా అన్నారు. పట్టణ స్థానిక సంస్థల సాధారణ ఎన్నికలు – 2026ను పురస్కరించుకుని సోమవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్ మున్సిపాలిటీకి సంబంధించి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఆయన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియలో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని, పోలింగ్ రోజున కేంద్రాల్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా విధులు నిర్వహించాలన్నారు. ఎన్నికల నియమావళి, బ్యాలెట్ బాక్సుల వినియోగం, పోలింగ్ సమయాల్లో అనుసరించాల్సిన విధానాలపై అధికారులు పూర్తి అవగాహన ఉండాలన్నారు. మున్సిపల్ ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన బాధ్యతలను, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందితమ ఓటుహక్కును వినియోగించుకోవడానికి ఫామ్–12 నింపి అందజేయాలని, సంబంధిత రిటర్నింగ్ అధికారులకు పంపించి, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలతో పోలిస్తే మున్సిపల్ ఎన్నికలు రాజకీయ పార్టీల ప్రాతిపదికన జరుగుతాయని, కాబట్టి అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 100% వెబ్ కాస్టింగ్ ఉంటుందని, దీని ద్వారా పోలింగ్ సరళిని నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను తప్పనిసరిగా పోలింగ్ కేంద్రం వెలుపల ప్రదర్శించాలని, పోలింగ్ ఏజెంట్ల సంతకాలను సేకరించాలని సూచించారు. అలాగే, మధ్యాహ్నం 2 గంటల తర్వాత ఎవరినీ విధుల నుండి రిలీవ్ చేయవద్దని స్పష్టం చేశారు. వృద్ధులు, దివ్యాంగులకు పోలింగ్ కేంద్రాల వద్దఅవసరమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అధికారులు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించి ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించాలని ఈ కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు హనుమంత్ నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ రాజు, నోడల్ అధికారులు మనోహర్, ఫణిందర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, మున్సిపల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయంతోనే రైతులకు అధిక లాభాలు: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ప్రకృతి వ్యవసాయంపై మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



పోస్టర్స్ ఆవిష్కరిస్తున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్


హాజరైన అధికారులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి జిల్లాలోని రైతులు రసాయన ఎరువులు, పురుగుల మందులకు స్వస్తి పలికి, ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలలో శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, వ్యవసాయ, ఉద్యాన శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన 'ప్రకృతి వ్యవసాయంపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని' ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎంపిక చేసిన 20 క్లస్టర్లలోని 2,500 మంది రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల భూసారం పెరగడమే కాకుండా, పెట్టుబడి ఖర్చు తగ్గి దిగుబడి పెరుగుతుందని వివరించారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు కూడా రసాయన వ్యవసాయం కంటే ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలే తట్టుకొని నిలబడతాయని ఆయన ఉదాహరణలతో వివరించారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ప్రభుత్వం నుండి ఎకరాకు ఏడాదికి 4,000 రూపాయల చొప్పున ప్రోత్సాహకం అందుతుందని, అలాగే మహిళా సంఘాల ద్వారా బయో ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్ల ఏర్పాటుకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వివరించారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో క్లాసులతో పాటు క్షేత్రస్థాయి సందర్శనలు కూడా ఉంటాయని, శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు గ్రామాల్లోని రైతులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు.

అనంతరం శిక్షణ బ్రోచర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.

అంతకుముందు కళాశాల ప్రాంగణంలో పండిస్తున్న ఉద్యాన పంటల సాగును కలెక్టర్ పరిశీలించగా, సాగు వివరాలు, స్ప్రింక్లర్ ల పనీ తీరును ఉద్యానవన పంటల శాస్త్రవేత్త మల్లేష్ ఆయనకు వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, జిల్లా పశు వైద్యశాల అధికారి రామారావు, ఆత్మ పిడి రామ్ కిషన్, ఏవో శివకుమార్, వ్యవసాయ శాస్త్రవేత్తలు శ్రీధర్, రఘువీర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రభావతి, రైతులు, ఇతర అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ యువతకు ఉపాధి శిక్షణ: జిల్లా కలెక్టర్ రాజర్షి షా




సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా



హాజరైన యువతులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి నిరుద్యోగ మైనారిటీ యువతకు స్వయం ఉపాధి కల్పించే ఉద్దేశంతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మూడు నెలల ఉచిత నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రం హమీద్‌పురాలోని ఉర్దూ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ (౧+వీఖీజ) ఆధ్వర్యంలో టైలరింగ్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ వంటి కోర్సుల్లో మూడు నెలల ఉచిత నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రత్యేకంగా సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్న అవకాశాలను దృష్టిలో ఉంచుకుని 'జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్' కోర్సును ప్రవేశపెట్టామని, దీని ద్వారా ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాలే కాకుండా స్వయం ఉపాధి పొందవచ్చని తెలిపారు. అదేవిధంగా మహిళల కోసం స్వయం ఉపాధిని ఇచ్చే 'టైలరింగ్' శిక్షణ కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, శిక్షణ పొందుతున్న అభ్యర్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరై, ప్రాక్టికల్ అంశాలపై దృష్టి సారించాలని కోరారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లతో పాటు ఉపాధి మేళాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కలిమ్, ఫాకల్టీ లు, శిక్షణార్థులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి.

వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచన.
పదవీ విరమణ పొందిన నలుగురు అధికారులు
36 సం"ల పోలీసు వ్యవస్థకు సేవలందించిన ముగ్గురు,
కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువా పూలమాలతో సత్కరించి, బహుమతి ప్రధానం చేసిన జిల్లా ఎస్పీ
పదవీ విరమణ పొందిన ఒక ఏఎస్ఐ, ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్, ఒక కానిస్టేబుల్
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నందు విశిష్ట సేవలందించి, సంఘ విద్రోహశక్తులతో పోరాడి, శాంతి భద్రతల పరిరక్షణలో కృషిచేసిన అధికారులు.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ .






ఏఎస్ఐ జక్కుల భూమన్న దంపతులను సన్మానిస్తున్న ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : దాదాపు 36 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవలందించి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నందు ప్రజారక్షణలో విశిష్ట సేవలు చేసి, గత నెల 31 వ తారీకు వరకు పోలీసు వ్యవస్థలో విధులు నిర్వర్తించి, పదవీ విరమణ పొందిన నలుగురు అధికారులకు ఈరోజు పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ కుటుంబ సభ్యులతో కలిసి ఆహ్వానించి, వారి సమక్షంలో పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఉండాలని, ప్రతి రోజు వ్యాయామం నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. సంఘవిద్రవశక్తులతో పోరాడడంలో మరియు శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు పాత్ర పోషిస్తూ పోలీసు వ్యవస్థకు విశేష సేవలు అందించి ఈ రోజు పదవి విరమణ పొందిన అధికారులకు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ప్రతి ఒక్కరిని వేరువేరుగా కుటుంబ సభ్యులతో కలిసి శాలువా పూలమాలతో సత్కరించి బహుమతి ప్రధానం చేసే అభినందించారు.

పదవి విరమణ పొందిన అధికారులలో

జే భూమన్న, ఏఎస్ఐ ఇచ్చోడా పోలీస్ స్టేషన్.

1990 బ్యాచ్లో ఆదిలాబాద్ జిల్లాకు కానిస్టేబుల్ గా ఎంపికై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో చురుకుగా విధులు నిర్వహిస్తూ 2014 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది 2025 సంవత్సరం గత మూడు నెలల క్రితం ఏఎస్ఐగా పదోన్నతి పొంది గత నెల 31 వ తారీఖున పదవి విరమణ పదవి పొందడం జరిగింది. సర్వీస్ నందు ఎక్కువకాలం జనరల్ డ్యూటీ చేస్తూ ప్రజలలో మమేకమై విధులు నిర్వర్తిస్తూ ప్రజా సేవలో సర్వీస్ను పూర్తి చేయడం జరిగింది.

ఈ ప్రభాకర్, హెడ్ కానిస్టేబుల్, తలమడుగు.

1990 బ్యాచ్ కానిస్టేబుల్ గా ఎంపిక 2015 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నందు విశిష్ట సేవలందించడం జరిగింది. తన సేవలకు మెచ్చిన ప్రభుత్వం సేవా పథకాన్ని అందజేసి సత్కరించింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నందు అన్ని పోలీస్ స్టేషన్లో చురుకుగా విధులు నిర్వర్తిస్తూ ఈనెల 31 వ తారీకున పదవీ విరమణ పొందడం జరిగింది.

ఆర్ నందులాల్, హెడ్ కానిస్టేబుల్ సిరికొండ.

1990 బ్యాచ్ నందు జిల్లా పోలీసు వ్యవస్థలోకి కానిస్టేబుల్ గా అడుగుపెట్టి 2018 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది గత నెల 31 వ తారీకు వరకు విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందడం జరిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నందు విధులు నిర్వర్తించి జనరల్ డ్యూటీ చేస్తూ, ప్రజారక్షణలో నందు తమవంతు పాత్ర పోషించడం జరిగింది.

అసదుల్లా ఖాన్, కానిస్టేబుల్ మావల పోలీస్ స్టేషన్

14 సంవత్సరముల పాటు హోంగార్డుగా విధులు నిర్వర్తించి 1995 బ్యాచ్ నందు కానిస్టేబుల్ గా ఎంపికై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నందు ఉన్న ముఖ్యమైన పోలీస్ స్టేషన్లో ఐడి పార్టీ, సంఘవిద్రవ శక్తులతో పోరాడడంలో మరియు ట్రాఫిక్ నందు విధులు నిర్వర్తించి, గత నెల 31 వ తారీఖున పదవీ విరమణ పొందడం జరిగింది. ఈయన సేవలకు నచ్చిన ప్రభుత్వం 2023 సంవత్సరంలో సేవా పథకాన్ని అందజేసి గౌరవించింది. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ డి. నాగేశ్వర్ రావు వ్రాసిన ఆర్టికల్ ను ఉదాహరణ గా చూపిన అలహాబాద్ హైకోర్టు.










మెట్ పల్లి అమృత తెలంగాణ ఫిబ్రవరి 02: మెజిస్ట్రేట్ గా ఉన్న సమయంలో పోలీసుల ఫర్దార్ ఇన్వెస్టిగేషన్ పై డి. నాగేశ్వరావు వ్రాసిన ఆర్టికల్ ని ఉదాహరణంగా చూపిస్తూ అలహాబాద్ హైకోర్ట్ తో పాటు, భారత సుప్రీం కోర్టు సైతం ఒక ల్యాండ్ మార్క్ జడ్జిమెంట్ వెలువరించిన సందర్భంగా ప్రస్తుత మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జిగా పనిచేస్తున్న డి. నాగేశ్వరావు ని సోమవారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మెహన్ రెడ్డి మాట్లాడుతూ, ఒక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వ్రాసిన లీగల్ రిఫరెన్స్ ని ఉన్నత న్యాయ స్థానం అయినా సుప్రీం కోర్టు గుర్తించడం సాధారణ విషయం కాదని, అలాంటి మెజిస్ట్రేట్ ప్రస్తుతం మా మెట్ పల్లి లో పనిచేయడం మా అందరికీ గర్వకారణంగా ఉందని అన్నారు. నిత్యం చదవడం, వ్రాయడం వల్ల మనం అనుకున్న రంగంలో, అనుకున్న లక్ష్యాల్ని సాధిస్తామని సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరావు అన్నారు. అనంతరం ఆయన, తనకి సన్మానం ఏర్పాటు చేసిన బార్ అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, అడిషనల్ పిపి చెర్లపల్లి ఆనంద్ గౌడ్, అసిస్టెంట్ పిపి జి. ప్రణయ్,అసిస్టెంట్ జిపి అబ్దుల్ హఫీజ్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శి గజేల్లి రామదాసు, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

గ్రీవెన్స్ దే ద్వారా ప్రజా సమస్యలకు పారదర్శకంగా తక్షణ పరిష్కారం
జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల






అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా వారి సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పైన సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేసి, ఫాలోఅప్ చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు.సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా పర్యవేక్షణ చేస్తామని హామీ ఇచ్చారు బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో చర్యలు తీసుకోవడమే మా ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు.

# న్యాయ పరిశోధనలో మైలురాయి: మెట్పల్లి గౌరవనీయ సీనియర్ సివిల్ జడ్జి శ్రీ. డి. నాగేశ్వరరావు గారికి మెట్పల్లి పోలీస్ అధికారుల ఘన సన్మానం.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 02: న్యాయశాస్త్ర రంగంలో మెట్పల్లి గౌరవనీయ సీనియర్ సివిల్ జడ్జి శ్రీ. డి. నాగేశ్వరరావు గారు చేసిన విశేష కృషికి గాను దేశ అత్యున్నత న్యాయస్థానాల్లో గుర్తింపు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, మెట్పల్లి సబ్ డివిజన్ పోలీస్ అధికారులు ఆయనను ఘనంగా సన్మానించారు.

తీర్పులలో పరిశోధనా వ్యాస ప్రస్తావన:

డి. నాగేశ్వరరావు గారు రచించిన Different Aspects of Section 173(8) of the CrPC అనే పరిశోధనా వ్యాసాన్ని దేశంలోని అత్యున్నత న్యాయస్థానాలు తమ ఇటీవలి తీర్పులలో ప్రామాణికంగా ప్రస్తావించడం (Reference) విశేషం.

భారత సర్వోన్నత న్యాయస్థానం (Supreme Court of India): 'తమిళనాడు రాష్ట్రం జం హేమేంద్ర రెడ్డి' (2023) కేసులో సెక్షన్ 173(8) పరిధిని వివరిస్తూ, నాగేశ్వరరావు గారి పరిశోధనను అత్యున్నత న్యాయస్థానం ప్రస్తావించింది.

అలహాబాద్ హైకోర్టు (Allahabad High Cour): 'అజయ్ సింగ్ జం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం' (2024) కేసులో కూడా వీరి వ్యాసాన్ని ఉటంకిస్తూ దర్యాప్తు సంస్థల అధికారాల పట్ల స్పష్టతనిచ్చింది.

పోలీస్ అధికారుల అభినందనలు:

ఈ అరుదైన గౌరవం లభించినందుకు మెట్పల్లి సీఐ వి. అనిల్ కుమార్ గారి ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు నాగేశ్వరరావు గారిని కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారికి పూల బొకే అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. న్యాయ పరిశోధనలు కేవలం అకడమిక్ అంశాలుగానే కాకుండా, న్యాయస్థానాల తీర్పులకు దిశానిర్దేశం చేసే 'ప్రెసిడెంట్స్' (Precedents) గా మారడం గర్వకారణమని అధికారులు ఈ సందర్భంగా కొనియాడారు. ఒక నిబద్ధత కలిగిన న్యాయాధికారి చేసిన మేధోమథనం న్యాయవ్యవస్థకు ఇంతటి మేలు చేకూర్చడం పట్ల మెట్పల్లి డివిజన్ ప్రజలు మరియు న్యాయవాద వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్ణ కారులకు సముచిత స్థానం కల్పించాలి. సంఘం అధ్యక్షుడు వంగల మహేష్.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఫిబ్రవరి 02: మెట్ పల్లి స్వర్ణకార సంఘ భవనంలో స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు వంగల మహేష్ పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో స్వర్ణకారులకు 26 వార్డులలో జరుగు కౌన్సిలర్ ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థులుగా స్వర్ణకారులకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే వార్డులలో వివిధ పార్టీలకు కౌన్సిలర్ గా అభ్యర్థిగా అన్ని పార్టీలకు స్వర్ణకారులు కొందరు వినతి పత్రం ఇవ్వడం జరిగింది పార్టీలతో సీనియర్ నాయకులుగా ఉంటున్న వారికి తగిన స్థానం కల్పించి అలాగే పట్టణంలో స్వర్ణకారుల జనాభా దృష్టిలో పెట్టుకొని వారి మద్దతు కోసమైనా స్వర్ణకారులకు టికెట్లు ఇవ్వాలని లేనిపక్షంలో స్వర్ణకారులు మున్సిపల్ జరువు ఎన్నికల్లో వివిధ పార్టీలో స్వర్ణకారులకు స్థానం కల్పించిన వారికి ఓటు ద్వారా తగిన గుణపాఠం చెబుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శితొగిడి విద్యాసాగర్ ఉపాధ్యక్షులు శ్రీపాద సతీష్ కోశాధికారి మల్యాల రాజశేఖర్, కలికోట లక్ష్మణ్, తునికి భూమయ్య, తునికి కిషన్, తొగిడి రమేష్ బెజ్జరం నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వార్డు సభ్యులు కన్నుమూత



యాదగిరిగుట్ట :అమృత్ తెలంగాణ: యాదగిరిగుట్ట మండలం, కాచారం సోమవారం, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు ఇప్ప శ్రీనివాస్ సోమవారం మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత వారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ యువనేత మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామ ప్రజలు యువత శోకసముద్రంలో మునిగిపోయారు. నేతలు కన్నీటి పర్వతం అయ్యారు.

# జిల్లా కేంద్రంలోబడ్జెట్ ప్రతుల దహనం

భువనగిరి :అమృత్ తెలంగాణ: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వికలాంగుల హక్కులను ఉల్లంఘించే విదంగా ఉందని, అసమానతను పెంపొందిస్తుందని వికలాంగుల వారు పేర్కొన్నారు. వికలాంగుల హక్కుల చట్టం, 2016 ప్రకారం, భారత రాష్ట్రం చట్టబద్ధంగా సమానత్వం, వివక్షత లేని వికలాంగుల పూర్తి భాగస్వామ్యాన్ని నిర్ధారించాల్సిన బాధ్యత ఉందనారు. ఈ చట్టం సమ్మిళిత విద్య, ఆరోగ్య సంరక్షణ, ఉపాధి, సామాజిక భద్రత, అందుబాటులో ఉన్న గృహనిర్మాణం, రవాణా మరియు ప్రజా సేవల హక్కులకు హామీ ఇస్తుంది. అయినప్పటికీ ఈ బడ్జెట్‌లోని నిబంధనలు ఈ చట్టబద్ధమైన హక్కులను వాస్తవికతలోకి అనువదించడంలో ఎటువంటి తీవ్రతను చూపించవు.

వికలాంగుల సాధికారత శాఖ కు మొత్తం కేటాయింపులలో స్వల్ప పెరుగుదల ఉన్నప్పటికీ, ఈ పెరుగుదల ప్రధానంగా ప్రకటించిన రెండు కొత్త పథకాలకు వెళుతుంది. మొత్తం బడ్జెట్ కేటాయింపులలో కేటాయింపులు 0.0286 శాతం మాత్రమే ఉన్నాయి, ఇది జిడిపిలో దాదాపు 0.008 శాతం దివ్యాంగ్జన్ కౌశల్ యోజన అని పిలవబడేది వికలాంగులకు ఉపాధిని కల్పించడంలో విఫలమైన అసమర్థమైన నైపుణ్య శిక్షణ పథకాల యొక్క మరొక పునరావృతం. నిధులు ఎక్కువగా శిక్షణా సంస్థలకు ప్రవహిస్తాయి, అర్థవంతమైన నైపుణ్య అభివృద్ధి లేదా ఉద్యోగ నియామకానికి తక్కువ ఆధారాలు ఉన్నాయి.

కీలకమైన కేంద్ర పథకాలు, విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి మరియు వ్యవసాయానికి కేటాయింపులలో తీవ్ర తగ్గింపులు వికలాంగులకు మరియు వారి కుటుంబాలకు తీవ్ర పరిణామాలను కలిగిస్తాయని, ఈ కోతలు పాఠశాలలకు అందుబాటులో లేకపోవడం, భరించలేని ఆరోగ్య సంరక్షణ, ఆకలి, అసురక్షిత గృహాలు, జీవనోపాధి అభద్రతకు దారితీస్తాయి. ఆహారం, వ్యవసాయ మద్దతులో కోతలు



ముఖ్యంగా గ్రామీణ వికలాంగులను తీవ్రంగా దెబ్బతీశాయి, ఇక్కడ వైకల్యం మరియు పేదరికం చాలా తీవ్రంగా కలుస్తాయి. ముఖ్యంగా, ఇందిరా గాంధీ వికలాంగుల పెన్షన్ పథకంలో ఎటువంటి మెరుగుదల జరగలేదు, ఇది 2012 నుండి నెలకు రూ.300 వద్ద స్తంభించిపోయింది.

వికలాంగుల కోసం, ఆర్థిక మంత్రి ప్రయోగించిన "ఆర్థిక క్రమశిక్షణ" అంటే క్షీణిస్తున్న సంక్షేమం, ప్రజా సేవలను బలహీనపరచడం మరియు మనుగడ ఖర్చులు పెరగడం. కార్పొరేషన్లు మరియు సంపన్నులకు పన్ను రాయితీలు ఇవ్వబడుతున్నప్పటికీ, మన హక్కులను అమలు చేయగలిగేలా చేసే ఖర్చులు క్రమపద్ధతిలో తగ్గించబడతాయి. ప్రభుత్వం ప్రగతిశీల పన్నులను అనుసరించడానికి నిరాకరిస్తుందనారు. వ్యయ కుదింపుపై ఆధారపడుతుంది. ఇది ప్రజా వ్యవస్థలు మరియు సామాజిక భద్రతా చర్యలపై ఎక్కువగా ఆధారపడిన వికలాంగులకు కూడా అసమానంగా హాని కలిగిస్తుందనారు. ఈ కార్యక్రమంలో ఎన్. పి .ఆర్. డి .జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి ,జిల్లా కోశాధికారి కొత్త లలిత, ఏ గోపి శ్రీహరి , అంజన్, మధులు పాల్గొన్నారు.

# ముజిగ మల్లన్న జాతరలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ...బెల్లంతో ఎమ్మెల్యే తులా బారం





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి నిర్మల్ జిల్లాలో ప్రసిద్ధి గాంచిన ముజిగ మల్లన్న జాతరకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా సాంప్రదాయంగా బెల్లంతో తుల బారం చేశారు. జాతరకు విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారితో అభిమానులు ఫోటోలు దిగారు. వీరి వెంట నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి రాంకిషన్ రెడ్డి, బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, యువ నాయకులు అనిల్ యాదవ్, తిరుమల్ గౌడ్, పాండురంగ్, గాడ్గే సుభాష్, రాహుల్ ముండే, గార్లతో పాటు నిర్మల్, బోథ్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇచ్చోడ ఆరే మరాఠి సంఘ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి నూతనంగా ఏర్పడ్డ ఇచ్చోడ ఆరే మరాఠి సంఘం సభ్యులు MLA అనిల్ జాధవ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా సంఘం సభ్యులు MLA అనిల్ జాధవ్ ను శాలువాతో సత్కరించారు.. సంఘం కు సంబంధించిన పనుల గురించి మీాూ దృష్టికి తీసుకెళ్లగా MLA సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడ్డ ఇచ్చోడ ఆరే మరాఠి సంఘానికి అధ్యక్షులుగా ఎన్నికైన సాయికిరణ్ జాధవ్ ను MLA అనిల్ జాధవ్ సత్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు – సాయికిరణ్ జాధవ్,ఉపాధ్యక్షులు – పాన్పట్టే సుభాష్, ప్రధాన కార్యదర్శి – పొడే అనిల్, కోశాధికారి – మెండల్కర్ లక్ష్మణ్, అడ్వైసరీకమిటి పెద్దలుఖరే శంకర్ పాటిల్ , చౌహాన్ సూర్యాకాంత్ పాటిల్, గంగాధర్ షిండే,సభ్యులు డుక్రె శ్యామ్, సాయి పాన్పట్టే, కదం చంద్రకాంత్, భోంస్లే శివ, కదం సందీప్ ఉన్నారు.

# ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి శూన్యం

ఆలేరు :అమృత్ తెలంగాణ: గడిచిన రెండు సంవత్సరాల కాలంలో ఆలేరు మున్సిపాలిటీ అభివృద్ధి శూన్యంగా మారిందని, ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. ఆలేరు పట్టణంలో సోమవారం సోమిరెడ్డి గార్డెన్లో ఆలేరు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మున్సిపల్ కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నటువంటి బిఆర్ఎస్ అభ్యర్థులకు గెలుపు కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యల గురించి వివరించారు. పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వము పైన వ్యతిరేకత ప్రజలలో చాలా ఉందని చెప్పారు. సిట్ కు కేసీఆర్ ను పిలవడం కక్ష సాధించడమేనని పేర్కొన్నారు. తిరిగి ఆలేరు మున్సిపల్ చైర్మన్ ను కైవసం చేసుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం, వర్కింగ్ ప్రెసిడెంట్ కుండే సంపత్, బొట్ల పరమేశ్వర్, వసుపరి శంకరయ్య, మదాని ఫిలిప్, బిఆర్ఎస్ పార్టీ ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల అభ్యర్థులు 1 పాకాల మౌనిక హరీష్, 2 మోతే కనకమ్మ వెంకటేష్, 3



యాట శివ, 4. బీజని కళ్యాణి మధు, 5. మొరిగాడి మాధవి వెంకటేష్, 6. రాయపురం శ్రీనివాస్, 7 బింగి లతా రవి, 8 పాశికంటి శ్రీనివాస్, 9. కందుల బాబు, 10 పోరెడ్డి జయ శ్రీనివాస్, 11 పంతం కృష్ణ, 12. మోర్తాల సునీత రమణారెడ్డి, నాయకులు వస్పరి శంకరయ్య, కందుల శంకర్, కోర్కోపుల కిష్టయ్య, జంపాల దశరథ, ఎ సి రెడ్డి మహేందర్ రెడ్డి, కర్రే అశోక్, గిరిరాజు వెంకటయ్య, బేతి రాములు, జల్లి నరసింహులు, జుగంటి పెద్ద ఉప్పలయ్య, జూకంటి ఉప్పలయ్య, ఎండి మదార్ ,ఎండి జమాల్, క్యాసగల అనసూయ, చింతకింది చంద్రకళ, మొరిగాడి ఇందిరా, సీసా మహేశ్వరి, యాట విజయలక్ష్మి, ముల్ల కళ కవిత పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలేరు మున్సిపాలిటీలో నామినేషన్ల ఉపసంహారణ

ఆలేరు :అమృత్ తెలంగాణ: రెండవ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా సోమవారం ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికల నుండి నలుగురు అభ్యర్థులు వారి నామినేషన్లు 3వ వార్డు నుండి బేతి రాములు , 5వ వార్డు నుండి మొరిగాడి వెంకటేశ్వర్లు, 8వ వార్డు నుండి పాశికంటి ఉమాదేవి,10వ వార్డు నుండి హసీనా బేగం నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్ ఆర్డిఓ కృష్ణా రెడ్డి ,సహాయ జిల్లా ఎన్నికల అధికారి మరియు కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి , రిటర్నింగ్ ఆఫీసర్లు వి ఆంజనేయులు, ఎం.సత్యాంజనేయ ప్రసాద్, పి.అనురాధ, హేమంత్ కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు వెంకటేష్, ఏం.తిరుపతి రెడ్డి, కే.ఉమా శంకర్, ఎస్. సత్తిరెడ్డి మరియు సిహెచ్. ఉదయ్ కుమార్ మున్సిపల్ మేనేజర్ బి.జగన్ మోహన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలీవుడ్ లో బడా నిర్మాణ సంస్థలో మాళవిక



సినిమా తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. తమిళ నటి మాళవిక మోహనన్ ఇప్పటివరకు తెలుగు సినిమాల్లో నటించింది లేదు. కానీ తెలుగు ఆడియన్స్ ను మాళవిక సుపరిచితురాలే. మాళవిక నటించిన ఎన్నో డబ్బింగ్ సినిమాలను తెలుగు ఆడియన్స్ ఇప్పటికే చూసేశారు. మాళవిక ఇండస్ట్రీలోకి వచ్చి ఆల్రెడీ పదేళ్లు దాటుతోంది. పదేళ్ల తర్వాత అమ్మడు ఇప్పుడు తెలుగులో సినిమా చేస్తుంది. మారుతి దర్శకత్వంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న ది రాజా సాబ్ సినిమాలో మాళవిక లీడ్ రోల్ లో నటిస్తోంది. రాజా సాబ్ తర్వాత మాళవికకు తెలుగులో మరిన్ని ఛాన్సులు క్యూ కడతాయని అందరూ అంటున్నారు. ఇదిలా ఉంటే మాళవిక గతేడాది యుద్ర అనే సినిమాతో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. సిద్దాంత్ చతుర్వేది హీరోగా రూపొందిన ఈ సినిమా అనుకున్న స్థాయిలో ఆడియన్స్ ను మెప్పించలేకపోయింది. ఇదిలా ఉంటే మాళవిక ఇప్పుడు మరో బాలీవుడ్ సినిమాకు సైన్ చేసిందని వార్తలు వినిపిస్తున్నాయి. రొమాంటిక్ కామెడీ జానర్ లో రూపొందనున్న ఓ భారీ ప్రాజెక్టుకు మాళవిక సైన్ చేసినట్టు తెలుస్తోంది. ఓ భారీ నిర్మాణ సంస్థ ఈ సినిమాను నిర్మించనుందని టాక్ వినిపిస్తోంది.

# 'సింగిల్స్'తో హాట్ లేడీ ఇక ట్రాక్‌లోకి వచ్చేసినట్టేనా?

డబుష్మాష్ వీడియోలతో నెట్టింట పాపులర్ అయిన ఢిల్లీ భామ కేతికశర్మ. సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్‌గా మంచి క్రేజ్‌ని సొంతం చేసుకున్న కేతిక వెర్సటైల్ డైరెక్టర్ పూరి దృష్టిని ఆకర్షించి తొలి అవకాశాన్ని దక్కించుకుంది. పూరి తనయుడు ఆకాష్ పూరి హీరోగా నటించిన రొమాంటిక్ మూవీతో టాలీవుడ్‌లో హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించింది. కానీ తొలి మూవీతో హాట్ బేబీగా గుర్తింపుని తెచ్చుకుందే కానీ హిట్‌ని మాత్రం దక్కించుకోలేకపోయింది. హాటీగా పూర్తి ఎఫర్ట్ పెట్టినా కథ, కథనాలు ఆకట్టుకోలేకపోవడంతో కేతికకు తొలి అడుగులోనే పరాభవం ఎదురైంది. ఆ తరువాత నాగశౌర్యతో చేసిన లక్ష్య, వైష్ణవ్ తేజ్‌తో చేసిన రంగ రంగ వైభవంగ కూడా అదే కోలలో చేరి కేతికని తవ్రంగా నిరాశకు గురి చేసింది. పవర్‌స్టార్‌తో కలిసి సాయిధరమ్ తేజ్ చేసినబ్రో కూడా కేతిక కెరీర్‌ని ట్రాక్‌లో పెట్టలేకపోయింది. అయితే ఇటీవల నితిన్ నటించిన రాబిన్ హుడ్ లో అదిదా సర్‌ప్రైజ్ అంటూ ఐటమ్ నంబర్‌లో హీటెక్కించింది. శేఖర్ మాస్టర్ వివాదాస్పద స్టెప్పులతో వార్తల్లో నిలిచింది. సినిమా హిట్ కాకపోయినా కేతికని మాత్రం వార్తల్లో నిలిపేలా చేసింది. అయితే కేతిక ఐటమ్ నంబర్లకే పరిమితమా? హీరోయిన్‌గా సక్సెస్‌ని దక్కించుకోలేదా? అనే కామెంట్‌లు వినిపించాయి. ఎంతగా ప్రయత్నించినా తనకు కమర్షియల్ విజయం లభించకపోవడంతో కేతిక కూడా కొంత నిరుత్సాహానికి గురైంది. అయితే తాజాగా శ్రీవిష్ణుతో కలిసి చేసిన సింగిల్ రీసెంట్‌గా విడుదలై మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. హీట్ సమ్మర్‌లో కూల్‌హిట్‌గా నిలిచి శ్రీవిష్ణుతో పాటు కేతికకు, లవ్ టుడే ఫేమ్ ఇవానకు మంచి విజయాన్ని అందించింది. చాలా రోజుల తరువాత కేతిక శర్మకు సింగిల్ తో సక్సెస్ లభించింది. దీంతో హాట్ లేడీగా పేరు తెచ్చుకున్న కేతిక ఇక



ట్రాక్‌లోకి వచ్చేసినట్టేనా? అనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి. ఫస్ట్ డే ఫస్ట్ షో నుంచే పాజిటివ్ టాక్‌ని సొంతం చేసుకున్న సింగిల్ వసూళ్ల పరంగానూ మంచి ఫిగర్లని నమోదు చేస్తుండటంతో ఇక కేతిక కెరీర్ టర్న్ అయినట్టేనని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. ఈ మూవీ తరువాత కేతిక తమిళ డైరెక్టర్ రాజేష్ ఎం.సెల్వ డైరెక్షన్‌లో ఓ మూవీ చేస్తోంది. ఇది కూడా హిట్ అనిపించుకుంటే తెలుగులో కేతికకు ఇక తిరుగుండదన్నమాటే.

# 200 కోట్ల బడ్జెట్ తో దేవరకొండ సినిమా!

ఈ నేపథ్యంలో ఈ సినిమా కోసం మైత్రీ మూవీ మేకర్స్ 200 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు నిర్మాణ వర్గాల నుంచి తెలిసింది. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ ఓ చిత్రం నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. 'కింగ్ డమ్' రిలీజ్ అనంతరం విజయ్ ఈ సినిమానే పట్టాలెక్కిం చనున్నాడు. బ్రిటీష్ కాలం నేపథ్యంలో సాగే స్టోరీ ఇది. 1854–1878 మధ్య జరిగిన చారిత్రాత్మక సంఘట నలు ఆధారంగా రూపొందిస్తున్నారు. భారీ కాన్వాస్ పై పిరియాడిక్ చిత్రంగా రూపొందనుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. కొన్నాళ్లుగా రాహుల్ ఇదే పనిలో ఉన్నాడు. ఇప్పటికే విజయ్ ద్యాన ముద్రలో ఉన్న పోస్టర్ ను కూడా రిలీజ్ చేసారు. పోస్టర్ తోనే ఓ రేంజ్ లో హైప్ క్రియేట్ అయింది. పాన్ ఇండియా స్థాయిలో ఇప్పటి వరకూ ఎవరూ తెరకెక్కించని పాయింట్ ని తీసుకుని తెరకెక్కిస్తున్నారు? అన్నది అర్థమైంది. బలమైన కథ, క థనాలతో రూపొందుతున్న చిత్రంగా అప్పుడే



ప్రచారం పీక్స్ కి చేరింది. మరి ఈ పాన్ ఇండియా సినిమా బడ్జెట్ ఎంత అన్నది ఇంతవరకూ ఎక్కడా బయటకు రాలేదు. కథని బట్టి బట్టి బడ్జెట్ కూడా భారీగా ఉంటుందని ఓ అంచనా తెరపైకి వస్తుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా కోసం మైత్రీ మూవీ మేకర్స్ 200 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు నిర్మాణ వర్గాల నుంచి తెలిసింది. సినిమాలో సెట్స్ కోసమే 70 కోట్లకు పైగా ఖర్చు అవుతుందిట.




# బికినీ బ్యూటీ సోనాల్ పర్ఫెక్ట్ టోన్డ్ లుక్



బాలయ్య–బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది సోనాల్ చౌహాన్ పరిచయం అవసరం లేదు. బాలయ్య–బోయపాటి కాంబినేషన్ సినిమాల్లో నటించిన ఈ ముంబై బ్యూటీ కెరీర్ లో కొన్ని చెప్పుకోదగ్గ బ్లాక్ బస్టర్లను అందుకుంది. అయితే సక్సెస్ ఉన్నా ఈ భామకు ఏదీ కలిసి రాలేదు. ప్రభాస్ ఆదిపురుష్ చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన ఈ బ్యూటీ బంగ్లాదేశ్ కి చెందిన ప్రముఖ పంపిణీదారుడు నిర్మిస్తున్న ఓ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీలో ఛాన్స్ కల్పించాడు. థర్డ్ పేరుతో ఈ మూవీ డాలీవుడ్ (బంగ్లాదేశ్) లో విడుదల కావాల్సి ఉంది. అయితే దానికి సంబంధించిన సరైన అప్ డేట్ లేదు. సౌత్ లో అన్ని పరిశ్రమలతో సంబంధాలు ఉన్నా, హిందీ పరిశ్రమను సోనాల్ ఎప్పటికీ వదిలిపెట్టదు. తాజాగా సోనాల్ చౌహాన్ షేర్ చేసిన ఫోటోషూట్ ఒకటి అంతర్జాలంలో సునామీ స్పీడ్ తో దూసుకుపోతోంది. సోనాల్ మతిచెడే బికినీ ఫోటోషూట్ లో టోన్డ్ లుక్ తో ఆకట్టుకుంది. తన కళ్లకు అందమైన బ్లాక్ రేబాన్ ని ధరించి మోడ్రన్ టచ్ ఇచ్చింది. బికినీపై మెస్సీ స్లిప్ ఆన్ డ్రెస్ ధరించిన చౌహాన్ రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చింది. సోనాల్ స్పెషల్ ఫోటోషూట్ వేగంగా యూత్ లోకి దూసుకెళుతోంది. వరుస ఫోటోషూట్లతో గ్యాప్ లెస్ గా సోనాల్ ప్రయత్నం చూసి, తిరిగి టాలీవుడ్ అవకాశాలు కల్పిస్తుందేమో చూడాలి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com